9న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి లోని ప్రముఖ కంపెనీ అయిన ప్రాగ్ రూరల్ ఐటి బిజినెస్ సొల్యూషన్స్ నందు కంప్యూటర్ టైపింగ్ లో నైపుణ్యం కలిగిన యువతీ యువకులకు ప్రాసెస్ అసోసియేట్స్, టీమ్ లీడర్ ఉద్యోగాల కొరకు 9తేది మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఇంటర్వ్యూలు జరగనున్నాయి. ఇంటర్వ్యూలు జరుగు స్థలం: ప్రాగ్ రూరల్ ఐటి బిజినెస్ సొల్యూషన్స్, 1ఫ్లోరు, సురభిగార్డెన్స్, అవిలాలసర్కిల్, తిరుపతి. డిప్లొమా/ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి, కంప్యూటర్ టైపింగ్ లో నైపుణ్యం కలిగిన వారు అర్హులు. జీతం 11వేల నుంచి 15వేల వరకు ఉంటుంది. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు తమ రెస్యూ మ్ (బయో డేటా ఫామ్)తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావలెను. సంప్రదించవలసిన మొబైల్ నెంబర్9191775082 79.

ముందస్తు అనుమతి తప్పనిసరి

జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నాడు- నేడు పనులను జూన్ 10వ తేదీ లోపు పూర్తి చేయాలని, ఇందుకు ప్రణాళికబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నాడు- నేడు పనుల పురోగతిలోపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు- నేడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసేందుకు చేపట్టిన ఈకార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు ప్రణాళికబద్ధంగా పనిచేసే పూర్తి చేసేందుకు కషి చేయాలన్నారు. పాఠశాలలకు వేసవి సెలవులు ఉన్నందున నాడు- నేడు పనులు జరుగుతున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రెండు రోజుల కంటే ఎక్కువ రోజులు సెలవులో వెళ్లేందుకు తప్పనిసరిగా జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా కలెక్టర్ వారి అనుమతి తీసుకోవాలని అన్నారు. నాడు- నేడుకు సంబంధించి పది కాంపోనెంట్ పనులను పూర్తి చేసిన అనంతరం అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. తరగతి గదులు, టాయిలెట్లు మరమ్మతులకు సంబంధించి పనులను ప్రారంభించాలన్నారు. సమావేశంలో సమగ్రశిక్ష ఏపిసి వెంకట రమణారెడ్డి, డీఈవో విజయేంద్ర రావు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

ఈశ్రం కార్డులతో ...

కార్మికులకు సామాజిక భద్రత

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కార్మికుల భద్రతతో పాటు సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. వీటిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి కార్మికశాఖ కోరుతోంది. ఈనేపథ్యంలో ప్రస్తుతం ఈశ్రం కార్డులు పంపిణీ చేయడం జరుగుతోంది. మేడే సందర్భంగా చిత్తూరులో ఈశ్రం కార్డులను అర్హులైన కార్మికులను పంపిణీ చేశారు. ఈ కార్డులు పొందడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అనేక సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందే అవకాశం ఉంటుంది. అర్హులైన ప్రతిఒక్క అసంఘటిత కార్మికుడు ఈశ్రం పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా కార్డులు పొందే అవకాశం కల్పించారు.

కరోనా సమయంలో అసంఘటిత కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని 2021లో సుప్రీం కోర్టు అసంఘటిత రంగ కార్మికుల భద్రత కల్పించేలా ఈశ్రం కార్డులు పొందేలా ఈశ్రం పోర్టల్‌ను ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం సర్వే అనంతరం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న పెద్దసంఖ్యలో ఉన్న కార్మికులు ఈశ్రం కార్డులు పొందే అవకాశం కల్పించింది. ఆగస్టు 2021 నుండీ ఈశ్రం కార్డులు రిజిస్టేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈశ్రం కార్డులు పొందటానికి ఈఎస్ఐ అమలు కాని 16 నుండీ 59 సంవత్సరాల వయసు కలిగిన భవన నిర్మాణ కార్మికులు, ఇంటిపనివారు, వ్యవసాయ కూలీలు, వీధి వ్యాపారులు, ఆశావర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, మత్స్యకారులు, ప్లాంటేషన్ వర్కర్స్, పాలు అమ్ముకొనేవారు, చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకొనేవారు అర్హులు.

ఈశ్రం కార్డుల ప్రయోజనం..!

పెద్ద సంఖ్యలో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రత కోసం ఆర్థిక సాయం పొందే అవకాశముంది. ప్రమాదవశాత్తు మరణించినా, అవయవాలు కొల్పోయిన వారికి ప్రభత్వం నుండీ సహాయం అందుతుంది. మరణించిన కార్మికుడికి బీమా సొమ్ము బ్యాంకు ఖాతాల ద్వారా నేరుగా లబ్దిదార్ల కార్మికుల నామినీల అకౌంట్‌ల్లోకి నేరుగా జమచేస్తారు. ఈశ్రం కార్డులు కలిగిన వ్యక్తులకు ప్రధానమంత్రి శ్రమ్ యోగిమాన్‌ధన్ పథకంలో కూడా కార్మికులుగా చేరే అవకాశముంది. ఎలాంటి రుసుం చెల్లించకుండా ఈశ్రం పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు. నమోదు కోసం సిఎస్‌సీ సెంటర్లు, పోస్టల్ కార్యాలయాలను సంప్రదించాల్సి ఉంటుంది. జిల్లాలోని లేబర్ కార్యాలయాల్లో లేబరు ఫెసిలిటీషన్ సెంటర్లు ఏర్పాటు చేసి కార్మికులకు ఈశ్రం కార్డులు పొందేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈశ్రం కార్డులు పొందేందుకు 16 నుండీ 59 సంవత్సరాల లోపు ఉన్న అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు అధార్‌కార్డు జీరాక్స్ కాఫీ, బ్యాంకు అకౌంట్ నెంబర్‌తో పాటు సెల్‌ఫోన్ నెంబర్‌ను ఇవ్వాల్సి ఉంటుంది. కార్మికశాఖ కార్యాలయం చిత్తూరు కార్యాలయం రెండో వలయం పరిధిలోని చిత్తూరు రూరల్, జీడి నెల్లూరు, గుడిపాల, యాదమరి, బంగారుపాళ్యం, చిత్తూరు మున్సిపల్ పరిధిలోని అసంఘటిత రంగ కార్మికులు ఈశ్రం కార్డులు పొందేందుకు ఎలాంటి సందేహాలున్నా 94925 55224 లేదా 99925 55223 ఫోన్ నెంబర్లను సప్రందించవచ్చు.

ఈశ్రం కార్డులు పంపిణీ చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి (ఫైల్ ఫొటో)

పిఎం ఎస్‌వైఎం- ఎన్‌పిఎస్ పథకం

అసంఘటితరంగ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధాన్, లఘువ్యాపారి మాన్‌ధాన్ అమలు చేస్తోంది. 18 సంవత్సరాల నుండీ 40 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు ఈపథకాల ద్వారా స్వయం ఉపాధి ఫించన్ పొందే అవకాశముంది. ఇందులో శ్రమయోగి మాన్‌ధాన్ రిక్షా కార్మికులు, వీధి వ్యాపారులు, భవననిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, మధ్యాహ్న భోజనకార్మికులు, బీడి కార్మికులు, ఇటుకల బట్టీ కార్మికులు, చేనేత, చర్మకారులు నెలవారి ఆదాయం రూ.15వేల లోపు ఉండాలి. లఘు వ్యాపారి మాన్‌ధాన్ స్వయం ఉపాధిదార్లు, దుకాణం యజమానులు, రిటైల్ వ్యాపారులు, రైస్‌మిల్లు యజమానులు ఆయిల్ మిల్లు యజమానులు, కమీషన్ ఏజెంట్లు, రియల్‌ఎస్టేట్ బ్రోకర్స్, చిన్న హోటళ్ళు యజమానులు లాంటి లఘువ్యాపారులు అర్హులు. సమీపంలోని మీసేవాలో ఈ పథకం ద్వారా ఇన్సురెన్స్ లబ్దిదారుడిగా చేరవచ్చు. 18సంవత్సరాల నుండీ 40 సంవత్సరాల వయసు గల వారు నెలవారీ ప్రిమియం రూ.55 నుండీ 200ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. ప్రీమియం చెల్లించిన సభ్యులు 60ఏండ్ల తరువాత నెలవారి పెన్షన్ రూ.3వేల వరకు పొందవచ్చు. మనం చెల్లించే ప్రీమియం ఎంత ఉంటుందో అంతే మొత్తం ప్రభుత్వం చెల్లిస్తుంది. మరణానతరం జీవిత భాగస్వామిక 50శాతం మొత్తాన్ని చెల్లిస్తారు. పదేళ్ళలోపు స్కీమ్ నుండీ వైదొలిగితే చెల్లించిన మొత్తానికి వడ్డీతో సహ చెల్లిస్తారు. ఈ పథకంలో చేరేందుకు అధార్ జీరాక్స్, బ్యాంకు అకౌంట్ నెంబర్, సెల్‌పోన్ వివరాలు పొందుపర్చాల్సి ఉంటుంది.

కార్మికశాఖ సంక్షేమ పథకాలు సద్వియోగం చేసుకోవాలి

కార్మికశాఖ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి. ప్రధానం నేడు ఈశ్రం కార్డులు పంపిణీ జరుగుతోంది. అలాగే బీమా, పెన్షన్ పథకాలు అమలు చేయడం జరుగుతోంది. చిత్తూరు కార్మికశాఖ పరిధిలోని అసంఘటితరంగ కార్మికులు ఎలాంటి సందేహాలున్నా కార్మికశాఖ కార్యాలయ పనివేళల్లో సంప్రదించి సదేహాలను నిర్తుత్తి చేసుకోవచ్చు.

- హెచ్‌సి. జగదీష్ బాబు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్

పది ఫలితాల్లో చిత్తూరు జిల్లాకు 17వ స్థానం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో చిత్తూరు జిల్లాలో రాష్ట్రంలో 17స్థానంలో నిలిచింది. ఈఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో చిత్తూరు జిల్లాలో పదోతరగతి పరీక్షలు 11,086 మంది విద్యార్థులు పరీక్షలు హాజరైయ్యారు. ఇందులో బాలురు 10,304, బాలికలు 21,390 మంది పదోతరగతి పరీక్షలు రాశారు. వీరిలో 7,81 బాలురు, 7,692 బాలికలు ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా 14,873 విద్యార్థులు పదిపరీక్షల్లో ఉత్తీర్ణత సాధించగా 64.78 శాతం బాలురు, 74.65 బాలికలు బాలికలు ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగా పదో తరగతి పరీల్లో జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలోని పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 69.53 శాతం ఉత్తీర్ణత సాధించి చిత్తూరు జిల్లా పది పరీక్షల్లో రాష్ట్రంలో 17 స్థానానికి పరిమితం అయ్యింది. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో రాష్ట్రంలో పార్వతీపురం మన్యం జిల్లా 87.47 శాతం ఉత్తీర్ణత సాధించి మొదటిస్థానంలో నిలువగా నంద్యాల జిల్లా 60.39 శాతం ఉత్తీర్ణత సాధించి చివరి స్థానంలో నిలిచింది.

ఉత్తీర్ణత శాతం తగ్గినా మంచి ఫలితాలే వచ్చాయి : డీఈఓ

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో చిత్తూరు జిల్లా 17వ స్థానంలో నిలచినా మంచి ఫలితాలే వచ్చాయని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల్లో చదివిన విద్యార్థులు ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావు పరీక్షా ఫలితాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కరోనా కారణంగా తరగతులు సక్రమంగా జరక్కపోవడం వల్ల వెనుకబడ్డారని గతేడాది నుండీ పదోతరగతి పబ్లిక్ పరీక్షల జరిగాయన్న విషయాన్ని మరచిపోరాదని అన్నారు. ఉపాధ్యాయులు కృషి ఫలితంగా విద్యార్థులు ఉత్తర్ణత సాధించేందుకు ఉపయోగపడిందని ప్రణాళికబద్ధంగా పదో తరగతి విద్యార్థులకు బోధించడం జరిగిందన్నారు.

ప్రతిభ చాటిన 'ప్రకాశం విద్యాలయ'

విద్యార్థులను అభినందిస్తున్న కరెస్పాండెంట్ సందీప్

చిత్తూరుఅర్బన్: పదో తరగతి పరీక్షాఫలితాల్లో స్థానిక 75 దొడ్డిపల్లిలోని ప్రకాశం విద్యాలయ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటారని పాఠశాల కరెస్పాండెంట్ సందీప్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలకు చెందిన పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు 90శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. పాఠశాల టాఫర్‌గా వర్షిత 584, హర్షిత్ 575, భవ్యశ్రీ 574 మార్కులు సాధించగా 550పైగా 11 మంది మార్కులు సాధించంగా 500లకు పైగా 22 మంది విద్యార్థులు మార్కులు సాధించారని పేర్కొన్నారు. వీరిలో హీనా కౌసర్ 568, పునిత్ 568, పూజిత 564, ఉదయ్ 559, పల్లివి 559, అనురాధ 558, లోషన్ 550, భూమిక 550 మార్కులు సాధించారు. ప్రథమ శ్రేణిలో 54, ద్వితీయ శ్రేణిలో 12, తృతియ శేణిలో 10 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన్నట్లు తెలిపారు, ప్రతిభ కనబరచిన విద్యార్థులు, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులను కరెస్పాండెంట్ అభినందించారు.

అత్యుత్తమ ఫలితాలకు నెలవు 'విజ్ఞాన దీప్తి'

విద్యార్థులను అభినందిస్తున్న కరెస్పాండెంట్లు

చిత్తూరుఅర్బన్: పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విజ్ఞానదీప్తి విద్యార్థులు ప్రతిభ చాటారు. శనివారం విడుదల చేసిన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో తమ పాఠశాలకు చెందిన శ్రావణి 582 మార్కులు సాధించిన పాఠశాల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారని పాఠశాల కరెస్పాండెంట్ ప్రకాష్ చంద్రారెడ్డి, నరేష్ చంద్రారెడ్డిలు తెలిపారు. నిహారిక 567, జావేరియా 567, పూర్వి 562, సంజన 560, మోనిష్ 558, సాహితి 552, అశ్రిత్ 552, జోత్స్నప్రియ 551 సాధించారని తెలిపారు. అలాగే 500లకు పైగా 28మంది విద్యార్థులు సాధించారని హెచ్‌ఎంలు త్యాగరాజులు, మహేంద్రరెడ్డిలు చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు విజ్ఞాన దీప్తి విద్యాసంస్థల వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, రామాజులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మండల టాపర్‌గా హేమంత్ కృష్ణ

చిత్తూరుఅర్బన్: శ్రీతిరుమల ఆదర్శ స్కూల్ విద్యార్థి హేమంత్‌కృష్ణ 592 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. పెనుమూరు మండలంలోని శ్రీతిరుమల అదర్శ స్కూల్ విద్యార్థులు పది పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన్నట్లు ప్రధానోపాధ్యాయురాలు ద్రాక్షయణి తెలిపారు. మండల ద్వితీయ ర్యాంకు లిఖిత 574, తృతీయ ర్యాంకు వాసవి 566 సాంధించారని 500పైగా 8మంది సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నగరి: ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు దీటుగా మార్కులు సాధించారు. శనివారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని 13 ఉన్నత పాఠశాలల్లో 11 ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. 783మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరిలో 423మంది విద్యార్థులు పాసయ్యారు. పుదుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ఎస్ మాలతి 564 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. దీంతో 6వ ఏడాది పుదుపేట ఉన్నత పాఠశాల ప్రథమస్థానం పొందే మార్కులు సాధించిన ఘనతను కైవసం చేసుకుంది. విద్యార్థిని ప్రధానోపాధ్యాయిని ప్రసన్నకుమారి దుస్సాలువలతో సత్కరించారు. అలాగే నగరి పట్టణంలోని ఎస్‌జీఎన్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్.మహేశ్వరి 556 మార్కులు సాధించి రెండవ స్థానాన్ని, పీసీఎన్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి మేఘశ్యామ్ 548 మార్కులు సాధించి తతీయ స్థానాన్ని, మండలంలోని ఎం.కొత్తూరు జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థిని మానస 540 మార్కులను సాధించి 4వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఎంఈవో శ్రీదేవి అభినందించారు.

పది ఫలితాల్లో 'రాయల్' విజయకేతనం

బంగారుపాళ్యం: శనివారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని రాయల్ పబ్లిక్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించారని కరస్పాండెంట్ శ్రీవాణి ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలోని విద్యార్థులు భాను చంద్ర 579, భాను 575, కుసుమ కళ్యాణి 574 మార్కులు సాధించారని తెలిపారు. పరీక్షలు రాసిన విద్యార్థుల్లో 80శాతం ఉత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు.

పలమనేరు: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో బాలికలదే పైచేయిగా నిలిచిందని ఎంఈఓ లీలారాణి తెలిపారు. మండలంలో బాలురు 310మందికి గాను 185 మంది, బాలికలు 418 మందికి గాను 322 మంది ఉత్తీర్ణత కాగా మొత్తం ఉత్తీర్ణతశాతం 79 శాతం అని తెలిపారు.

పదోతరగతి మండల టాపర్‌గా వి.నేత్ర



పెద్దపంజాణి: మండలంలోని పదోతరగతి పరీక్షలు 667 మంది విద్యార్థులు హాజరయ్యారని 433 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు హేమలత తెలిపారు. రాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న వి.నేత్ర 582 మండలంలో మొదటి మార్కులు, శంక్రయలపేట పాఠశాలలో చదువుతున్న ఎం.నిర్ణయశ్రీ 580 మార్కులు, నేలపల్లి జిల్లా పరిషత్ పాఠశాల చదువుతున్న పూర్ణిమరెడ్డి, 568 మార్కులతో ఉత్తీర్ణత సాదించనట్లు ఆమె తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

టెన్త్ ఫలితాలు 70శాతంతో రాణింపు





గంగాధరనెల్లూరు: 10వ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులు కలిసి 70శాతం ఫలితాలను సాధించారు. మండలంలో గంగాధర నెల్లూరు హైస్కూల్ 60 శాతం, నెల్లేపల్లె హైస్కూల్ 86 శాతం, తూగుండ్రం హైస్కూల్ 86 శాతం, మహాదేవ మంగళం హైస్కూల్ 50శాతం, ముక్కళత్తూరు హైస్కూల్ 67 శాతం, కాళేపల్లె హైస్కూల్ 56 శాతం, పెడకంటిపల్లె హైస్కూల్ 46 శాతం, వేపంజేరి హైస్కూల్ 31శాతం, మేనాటంపల్లె హైస్కూల్ 52 శాతం, బాలగంగనపల్లె హైస్కూల్82 శాతం సాధించాయి. అదేవిధంగా ఎట్టేరి శ్రీభానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 100శాతం, ఆవలకొండ ఐజెడ్‌ఎం హైస్కూల్ 59 శాతం ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని యశ్విత 600 మార్కులకు గాను 564 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అలాగే ప్రయివేట్ స్కూల్స్ ఎట్టేరి శ్రీభానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని నిఖిత 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించారు. టెన్త్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈవో రాజేంద్రన్ అభినందించారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఫలితాలు..

బైరెడ్డిపల్లి: మండలంలోని కమ్మనపల్లి ఏపీ రెసిడెన్సీ స్కూల్ విద్యార్థులు మండలం టాపర్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ ఇపి.శోభ ఓ ప్రకటనలో తెలిపారు. బి.శాలిని 582, ఎల్.పూజిత 581, ఎం.మైత్రి 580 మార్కులు సాధించి మండలం టాపర్స్‌గా నిలిచారని తెలిపారు. అలాగే మండలంలోని రెండో స్థానంలో ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఎల్.రోహిత్ 575, ఎం.ప్రేమ్ కుమార్ 575 మార్కుల్లో మండలలో రెండో స్థానం కైవసం చేసుకున్నారు.

యాదమరి: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో యాదమరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన టి.షీజ 600 మార్కులకు గాను 556 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా పాఠశాలకు చెందిన విద్యార్థి హరీష్ 509 మార్కులు, ఆర్ అనిసా తబస్సుమ్ 502 మార్కులు సాధించారు. విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు గిరిరాజ, ఉపాధ్యాయ బందం శుభాకాంక్షలు తెలియజేశారు.

గంగవరం : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో బాలికలదే పైచేయి అని మండల విద్యాశాఖ అధికారి లీలావతి తెలిపారు. గంగవరం ఉన్నత పాఠశాలకు చెందిన జ్వాలా 569 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో అలాగే కల్లుపల్లి పాఠశాలకు చెందిన నవ్యదీపు 562 మార్కులతో ద్వితీయస్థానం నిలిచారని తెలిపారు. 16 ఉన్నత పాఠశాలల్లో మొత్తం 573 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 393 మంది పాసై 68.5శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

కత్తెరపల్లి విద్యార్థులు టాపర్స్



కార్వేటినగరం: పదోతరగతి పరీక్షా ఫలితాల్లో కత్తెరపల్లి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి మండలంలో టాఫర్లుగా నిలిచినట్లు డీసీఈబీ కార్యదర్శి కే.హేమారెడ్డి, మండల విద్యాశాల అధికారి ఎం.విజయ కుమార్ తెలిపారు. మండలంలోని కత్తెరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న సాయిసౌమ్య 571 మార్కులు సాధించి మండల టాఫర్‌గా నిలిచిందని, అదే పాఠశాలకు చెందిన జశ్వంత్ 570మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. స్వామి వివేకానంద ఉన్నత పాఠశాలకు చెందిన హారిక 568మార్కులతో తతీయస్థానంలో నిలిచినట్ల తెలిపారు. మండలంలో మొత్తం 411మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందని, అందులో 308 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. ఆర్కేఎస్సార్ ఉన్నత పాఠశాల 54 శాతం, కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాల 41 శాతం, పాధిరికుప్పం ఉన్నత పాఠశాల 87 శాతం, డీఎం పురం ఉన్నత పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత, టికేఎంపేట 50 శాతం, గంగమాంబాపురం 95 శాతం, ఆర్కేబీబీపేట 78 శాతం, లక్ష్మీనరిసింహా 60 శాతం, కత్తెరపల్లి 98.5 శాతం, స్వామి వివేకానంద విద్యామందిర్ వందశాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ తెలిపారు.

మండల టాపర్ తరుణ్

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం జెడ్పి హైస్కూల్‌కు చెందిన తరుణ్ పదోతరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 573 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడని మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య శనివారం ఓప్రకటనలో తెలిపారు.

పది ఫలితాల్లో బాలికలదే పైచేయి

రొంపిచెర్ల: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో బాలికలదే పై చేయి అని ఎంఈఓ తెలిపారు. పెద్దమల్లెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని శశి ప్రియ 600 మార్కులకు గాను 575మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా మోడల్ స్కూల్‌కు చెందిన పూజిత 600 మార్కులకు గాను 572 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈవిద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బందం శుభాకాంక్షలు తెలియజేశారు.

మండలం టాపర్ ప్రసాద్ రెడ్డి

శాంతిపురం: మండలంలో పదో తరగతి ఫలితాల్లో బాలయోగి గురుకుల పాఠశాలలో చదువుతున్న ప్రసాద్‌రెడ్డి 580 మార్కులు సాధించి మండలం టాపర్‌గా నిలిచారు. ఏపీ మోడల్ స్కూల్‌లో చదువుతున్న హారిక 566మార్కులు సాధించి ద్వితీయ స్థానం, ప్రవీణ్ కుమార్ 561 మార్కులు సాధించి తతీయ స్థానంలో నిలిచారు. అలాగే మండలంలోని బాలయోగి గురుకుల పాఠశాల 71శాతం ఫలితాలు సాధించి మండలం మొదటి స్థానంలో నిలిచింది. తులసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 27శాతం సాధించి మండలానికి చివరి స్థానంలో నిలిచింది. శాంతిపురం మండలం పదవ తరగతి ఫలితాల్లో 50 శాతం ఫలితాలు సాధించింది.

ఎస్ఆర్ పురం: మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 49 కొత్తపల్లిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చరణ్య 571 మార్కులు మండల టాపర్‌గా నిలిచింది. పూల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉదయ్ సాయి 568 మార్కులతో ద్వితీయ స్థానం, 49 కొత్తపల్లిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హాసిని 564 మార్కులతో మండలం తృతీయ స్థానంలో నిలిచారని ఎంఈఓ అరుణాచలం రెడ్డి తెలిపారు. మండలంలో ఆరు ప్రభుత్వ పాఠశాలు, నాలుగు ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి 352 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 327మంది ఉత్తీర్ణులయ్యారని, మండలంలో 93శాతం పాసయ్యారని తెలిపారు.

పది ఫలితాల్లో మండలం 52 శాతం: ఎంఈఓ

బంగారుపాళ్యం: పదవ తరగతి ఫలితాల్లో మండలం 52 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. 809 మంది పరీక్షకు హాజరుకాగా 423 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. మండలం 52 శాతం సాధించిందన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల 24 శాతం, జిల్లా పరిషత్ బోడబండ్ల జిల్లాపరిషత్ పాఠశాల 76 శాతం, ఎగువ రాగిమనిపెట్ట 38 శాతం, గుండ్ల కట్టమంచి 51 శాతం, మంగళపల్లి 70శాతం, మొగిలిమిట్టూరు 34శాతం, పిడివి కండిగ 23 శాతం, టేకుమంద 50శాతం, కుంభకుప్పం 53శాతం, తుంబపాళ్యం 50శాతం, నల్లగాడు పాఠశాల 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 562 మార్కులతో మండలంలోని మంగళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నందిని మొదటి స్థానం కైవసం చేసుకున్నదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విజేత 75శాతం, సరోజిని 95 శాతం, రాయల్ పబ్లిక్ స్కూల్ 80శాతం, ఉషోదయ 91 స్టేట్ మేరీ 84 శాతం, విద్యార్థి 75శాతం సాధించాయని మండల టాపర్‌గా విజేత ప్రైవేట్ పాఠశాల విద్యార్థిని ప్రతిమ 581 మార్కుతో మొదటి స్థానాన్ని సాధించారని తెలిపారు.

పది ఫలితాల్లో 'విజయం' విజయకేతనం

చిత్తూరుఅర్బన్: శనివారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో విజయం విద్యాసంస్థల్లో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాల విద్యార్థుల్లో నికిత 581, యాసిక్ 580, రోహిత్ కుమార్ 570, రితిక 569, యశ్వంత్ 559, అలాగే 540 కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు 18 మంది, 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 35 మంది విద్యార్థులు మార్కులు సాధించాలని. తమ పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు 95% సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తమ పాఠశాల అధ్యాపక బందం, బోధన పద్ధతులు, ఒత్తిడిలేని విద్యావిధానం కారణమని విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శైలజ మూర్తి తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ఆవరణంలో అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శైలజ మూర్తి

16,17 తేదీల్లో సంతపేట గంగ జాతర

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూపేష్ గోపినాథ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 16,17వ తేదీలో ఘనంగా సంతపేట గంగజాతర ఘనంగా నిర్వహించనున్నట్లు జాతర నిర్వహకులు భూపేష్ గోపినాథ్ తెలిపారు. శనివారం స్థానిక సంతపేటలోని భూపేష్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన సంతపేట గంగజాత ఈ ఏడాది భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు, సౌకర్యాలు చేస్తున్నట్లు తెలిపారు. తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా నిర్వహించే సంతపేట గంగజారకు చిత్తూరు, పరిసర ప్రాంతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న అమ్మవారిని సేవించుకోవాలని కోరారు. ప్రాంత, మతబేధాలను పాటించకుండా అందరూ జాతరలో పాల్గొనాలని కోరారు. సంతపేటలోని పెద్దలు, యువకుల సహాయ సహకారాలతో భక్తుల నుండీ ఎలాంటి విరాళాలు సేకరించకుండా తన సొంత ఖర్చులో జాతను నిర్వహిస్తున్న భూపేష్ గోపినాథ్ తెలిపారు.
గమనిక: పై వార్త యాడ్‌వార్త ఫోటోతో సహా పెట్టగలరు.

జగన్ ప్రభుత్వంలో..

నిరుద్యోగులకు తీరని అన్యాయం

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న పట్టభద్రులు

ప్రజాశక్తి -గంగాధరనెల్లూరు: నిరుద్యోగులకు జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు రాకుండా తీరని అన్యాయం జరిగిందని నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ భీమినేని చిట్టిబాబు నాయుడు ధ్వజమెత్తారు. గంగాధర నెల్లూరు టిడిపి కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు పలువురు పట్టభద్రులతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్ర రాష్ట్రం మత్తుకుబానిసై మొదటి స్థానంలో ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పేర్కొనడం చూస్తేనే మన రాష్ట్రపరిస్థితి ఎంత దిగజారిపోయిందో అర్థమవుతుందని అన్నారు. ప్రతిపక్షనేతగా జగన్మోహన్‌రెడ్డి హామీలతో నిరుద్యోగులు మోగా డీఎస్సీ పేరుతో మోసం చేశారని ఆరోపించారు. టీడీపీ అధ్యక్షులు స్వామిదాస్, చెంగ్రాల యాదవ్, లోకనాథ్‌రెడ్డి, జయశంకర్ నాయుడు, రుద్రయ్య నాయుడు, రాజేంద్రన్, శ్రీధర్ యాదవ్, రావిళ్ల లోకేష్, కేతినేని లోకేష్ నాయుడు, దేవసుందరం పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఆర్డీవో సుజన

ప్రజాశక్తి- కార్వేటినగరం: రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నగరి ఆర్డీవో సుజన అన్నారు. శనివారం మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ శ్మశాన వాటికలులేని గ్రామాలను గుర్తించి వెంటనే శ్మశానవాటికలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే నూతనంగా వివాహాలు అయిన కుటుంబాలను గుర్తించి కొత్తరేషన్ కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారు. రీసర్వేలను వేగవంతంగా పూర్తి వేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ పుల్లారెడ్డి, డీటీ లక్ష్మీపతి, మండల సర్వేయర్ సురేష్, ఆర్.ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

అప్పుల్లో ఆదర్శం.. అభివృద్ధిలో శూన్యం..

మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

ప్రజాశక్తి- శాంతిపురం: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అప్పులు చేయడంలో ఆదర్శంగా నిలిచిందని, అభివద్ధి చేయడంలో ఆమడ దూరం వెనుకబడిందని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని చిన్నారిదొడ్డి పంచాయతీ కొత్తపేట గ్రామంలో ఇదేం కర్మ కార్యక్రమాన్ని చేపట్టారు. శాంతిపురం మండలం తెలుగుదేశం నేతలతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఉద్యోగస్తులకు జీతాలు, పెన్షనర్లకు పింఛను నెలనెలా ఇవ్వలేక అప్పులు చేయడానికి వైసిపి ప్రభుత్వానికి సమయం సరిపోతుందని అన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం వీధి దీపాలు అభివద్ధి ఏమాత్రం నోచుకోలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రం మొత్తం వర్షాలు పడుతుండటంతో గ్రామాల్లో డ్రైనేజీ సరిగాలేక మురుగు నీరంతా వీధుల్లో ప్రవహించి ప్రజలు రోగాలభారిన పడుతుంటే ప్రభుత్వానికి ఏమాత్రం చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఈరాష్ట్రానికి అవసరమా అన్నారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి కరపత్రాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు విశ్వనాథ నాయుడు, కార్యదర్శి పివి.నాగరాజు, క్లస్టర్ విజయ రామిరెడ్డి, చంద్రశేఖర్, ఉదయ్ కుమార్, ఆర్.నాగరాజు, బాలకృష్ణ, చలపతి, మణి, బసవరాజు పాల్గొన్నారు.

నూతన డీఎస్పీని కలిసిన ఆషా అధ్యక్షులు

ప్రజాశక్తి-రేణిగుంట: డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భవ్య కిషోర్ ను శనివారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు, సంస్థ ముఖ్య సలహాదారురాలు అమ్ములు రాజు మర్యాదపూర్వకంగా కలిసి సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

జనరంజకంగా జగన్ పాలన : డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి- పాలసముద్రం: రాష్ట్రంలో జనరంజకంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ శాఖ మంత్రి కే నారాయణస్వామి తెలిపారు. శనివారం పాలసముద్రం గ్రామ సచివాలయపరిధిలో పాలసముద్రం దళితవాడ, దీనబందపురం, ఆది ఆంధ్రవాడ గ్రామాల్లో జడ్పీటీసీ సభ్యుడు అంబలగన్, మండల కన్వీనర్ తులసీరామ్ యాదవ్, సర్పంచ్ అయ్యప్ప, ఎంపీటీసీ గోవిందరాజులు ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి డిప్యూటీ సీఎం విచ్చేసి మండలస్థాయి అధికారులు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. లబ్ధిదారులకు సంక్షేమ బుక్‌లెట్ అందించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. డిప్యూటీ సీఎం వైఎస్సార్‌సీపీకి పెరుగుతున్న ప్రజాఆదరణ చూసి ఓర్వలేక టిడిపి నేతలు పచ్చ మీడియాలను అడ్డంపెట్టుకొని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుయత్తులు పన్నినా ప్రజలు వాటిని నమ్మేప్రసక్తి లేదని స్పష్టం చేశారు. తహశీల్దార్ బాబు, ఎంపిడిఓ శ్రీనివాసన్, ఎంఈవో రాజేంద్ర ప్రసాద్, ఐకెబి ఏపిఎం పరిధి మస్తాన్, ఆర్‌బికె ఛైర్మన్ పోలయ్య, సర్పంచులు గాలి మహేష్ బాబు, భాస్కర్‌రెడ్డి, జీవిత, లిల్లీ, కనురెక, నరసింహ రాజు, మాజీ మండల అధ్యక్షురాలు ఇందిరమ్మ పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం

సంక్షేమంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట

వర్షంలోనూ పర్యటించిన మంత్రి రోజా

ప్రజాశక్తి- నగరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె శనివారం నగరి మున్సిపాలిటీ వెస్ట్ సచివాలయం పరిధిలోని 25, 26వ వార్డులలోని చిదంబర నగర్, ఆదంకాలనీ, రాజేశ్వరి థియేటర్ వెనుక వైపుగల వీధుల్లో పర్యటించారు. వర్షంలోనూ గొడుగుపట్టుకు వచ్చిన మంత్రికి అపూర్వస్వాగతం లభించింది. ప్రతి ఇంటినీ సందర్శించిన మంత్రి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. సమస్యలు ఉంటే తన దష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కారచర్యలు చేపడతానని తెలియజేశారు. మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, వైస్ ఛైర్మన్ బాలన్, సచివాలయ కన్వీనర్ దయానిధి, వార్డు కౌన్సిలర్లు బి.జ్యోతి, ఇంద్రయ్య, బీడీ భాస్కర్, మోహన్ రాజ్, బిలాల్ పాల్గొన్నారు.

కల్వర్టు, రోడ్డును ప్రారంభించిన మంత్రి

నిండ్ర మండలంలోని ఆత్తూరు గ్రామంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నిధులు రూ.17.50 లక్షలతో నిర్మించిన కల్వర్టు, సిమెంట్ రోడ్డును శనివారం మంత్రి ఆర్‌కె.రోజా ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్తూరు సచివాలయం పరిధిలో ఆత్తూరు, ఓరూరుపేట రెండు పంచాయతీలలో రూ.1.60కోట్ల అభివద్ధి పనులు జరిగాయని తెలిపారు. గ్రామ సచివాలయం భవనానికి రూ.40లక్షలు, రైతు భరోసా కేంద్రానికి రూ.21.8లక్షలు, రూ.12.43లక్షలు, బల్కమిల్క్ చిల్లింగ్ యూనిట్‌కు రూ.3.3లక్షలు, సిసి రోడ్లు, కల్వర్ట్‌లకు రూ.17.5లక్షలు, బోర్వెల్ కోసం రూ.4.5లక్షలు, రూ.63.37లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. సచివాలయం అభివద్ధికి సిబ్బందికి, వాలంటీర్స్ కషిచేస్తున్నట్లు చెప్పారు. నిండ్ర మండలం ఎంపీపీ, వైస్‌ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.

చలానాలు త్వరగా కట్టండి

డిపో సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ శాస్త్రి

ప్రజాశక్తి- పులిచెర్ల: ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేస్తున్న సూపర్వైజర్లు ముందురోజు మద్యం విక్రయించగా వచ్చిన నగదును సకాలంలో బ్యాంకులలో జమ చేయాలని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ శాస్త్రి ఆదేశించారు. చిత్తూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ దయాసాగర్, డిపో ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు శనివారం పులిచర్ల మండలంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈసందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కొంతమంది సూపర్వైజర్లు నగదు చెల్లించడంలో ఆలస్యం చేస్తుంటారని అలాంటి వారిని విచారించి కారణాలు తెలుసుకుని చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనిఖీలకు వచ్చిన సమయంలో ప్రతిఒక్కరూ హాజరుగా ఉండాలని లేనివారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాటిల్ టు బాటిల్ తనిఖీ చేయడం వల్ల సంబంధిత సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయడానికి ఆస్కారం ఉండదన్నారు. ఆన్లైన్ యాప్ ద్వారా నిల్వ ఉన్న స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. ఆయన వెంట వెరిఫికేషన్ ఆఫీసరు నాగరాజు పాల్గొన్నారు.

నారాయణస్వామికి రాజకీయ సన్యాసం తప్పదు

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి

ప్రజాశక్తి- వెదురుకుప్పం: డిప్యూటీ సిఎం కళత్తూరు నారాయణస్వామికి రాజకీయ సన్యాసం తప్పదని టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్‌బి. సుధాకర్‌రెడ్డి శనివారం ఓప్రటనలో జోష్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు గెలుపు గాలికి ఆయన కొట్టుకుని పోతారని అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన స్వామి నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ అభివద్ధి పనిచేయలేదని విమర్శించారు. చంద్రబాబు తలపెట్టిన ఎన్టీఆర్ జలాశయం నుంచి 32చెరువుల అనుసంధానం బుట్టదాఖలు అయ్యిందని అన్నారు. పర్యాటక కేంద్రమైన పులిగుండు అభివద్ధి అటకఎక్కిందని, వెదురుకుప్పం డిగ్రీ కళాశాల భవనాలు ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పలేమని ఎద్దేవా చేశారు. కార్వేటినగరం బైపాస్ రోడ్డు ఫైల్‌కు చెదలు పట్టిందని, దేవలంపేట మార్గంలో వెదురుకుప్పం, ఎస్‌ఆర్‌పురం మండలాల మధ్యలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయాలన్న ప్రజల కోర్కెను పట్టించుకోవడం లేదన్నారు. ఆయన వల్లనే స్వంత పార్టీలో తిరుగుబాటు మొదలయ్యిందని తెలిపారు. పెనుమూరు మండలంలో ఎంపిపి, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులే ఆయనపై విమర్శలు చేస్తున్నారని చెప్పారు. పాలసముద్రం ఎంపిపి గపగడపకు కార్యక్రమాన్ని బహిష్కరించారని తెలిపారు. కార్వేటినగరం మండలంలో కొందరు ఎంపీటీసీలు, సర్పంచులు రాజీనామాలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు జిడి నెల్లూరులో టిడిపి అభ్యర్థిగా ఎవరికి టిక్కెట్టు ఇచ్చినా 50వేల మెజారిటీ సాధిస్తారని సుధాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

సేల్స్ ట్యాక్స్ విషయంలో టిడిపిని లాగొద్దు..

అసత్యపు ఆరోపణలు మానుకోండి
ఎమ్మెల్యేకి పట్టణ టిడిపి నాయకుల హితవు

ప్రజాశక్తి- పలమనేరు: సేల్స్‌టాక్స్ అధికారులపై మీరు దాడిచేసి టిడిపిపై అసత్యపు ఆరోపణలు చేయడం మానుకోవాలని పలమనేరు టిడిపి నాయకులు ఎమ్మెల్యే వెంకటే గౌడకు హితవు పలికారు. శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లా మైనార్టీసెల్ కార్యదర్శి ఖాజాపీర్, నియోజకవర్గ ఎస్సీసెల్ నాయకులు గ్యాస్ నాగరాజు, పట్టణ కార్యదర్శి గిరిబాబు మాట్లాడారు. వెంకటేగౌడపై వచ్చే అభియోగాలను అబద్ధాలతో కప్పిపుచ్చుకోవడమే పనిగా పెట్టుకున్నారని, మీపై వస్తున్న విమర్శలకు వివరణ ఇచ్చుకోవాలన్నారు. టిడిపిపై బురద చల్లడం పద్ధతి కాదని, మీరు చెప్పే పొంతనలేని మాటలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సేల్స్‌టాక్స్ అధికారులు అవినీతికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలే తప్ప భౌతికదాడులుకు పూనుకోవడం కరెక్టు కాదన్నారు. మదన్ మోహన్, లోకేష్, చిన్ని, బాబాజాన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

ప్రజాశక్తి- నగరి: నగరి మున్సిపాలిటిలోని కీళపట్టు పెరుమాళ్‌నగర్‌కు చెందిన వైసిపి నాయకులు విజయ్, ఆలీ, ఆనంద్, రమేష్, సురేష్‌లు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని నగరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్ఛార్జ్ గాలి భానుప్రకాష్ టీడీపీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్తు తెలుగుదేశంతోనే సాధ్యమని అన్నారు. నగరి నియోజకవర్గంలో వైసీపీ హామీలకు మోసపోయిన యువత తెలుగుదేశంలోకి రావాలని, టిడిపి గెలుపించుకుని నగరిను అభివద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అల్లిముత్తు, ఢిల్లీబాబు, చిరంజీవి, శ్రీనివాసులు, జగదీష్, దామోదరం పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రాజీవ్ నగర్ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

కోలా ఆనంద్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న రాజీవ్ నగర్ కాలనీ ఇంటి స్థలాల అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలని బీజేపీ మీడియా ప్రతినిధి కోలా ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రాజీవ్ నగర్ లోని రచ్చబండ వద్ద శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు పార్టీలు మారుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకుని యదేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. ఒక ఇంటి పట్టాను అనేక మందికి అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని వాపోయారు. రాజీవ్ నగర్ నందు జరిగిన అతిపెద్ద కుంభకోణముపై సిబిఐ చేత సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులు ఏ పార్టీ వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అతిత్వరలో రాష్ట్ర బిజెపి నేతల సూచనలతో, కేంద్ర కమిటీ నేతలతో కలిసి సిబీఐకి ఛార్జ్ షీట్ ఫైల్‌ను దాఖలు చేసి, ఆ సంస్థ ద్వారా నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, గరికపాటి రమేష్, సుందర రాజు, కొండేటి గోపాల్, మద్దు వాసు యాదవ్, కోనేటి అయ్యప్ప, పుణ్యం ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానంలోని బోరుబావి నీళ్లు వద్దు

మిట్టపల్లూరు గ్రామస్థుల వినతి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: మున్సిపాలిటీ, మొదటి వార్డు, మిట్ట పల్లూరు గ్రామంలోని తాగునీటికి శ్మశాన వాటికలోని బోరుబావి నీళ్లు సరఫరా వద్దని పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కెవెల్ ఎం ఎన్ రెడ్డిని మిట్ట పల్లూరు గ్రామ ప్రజలు బుధవారం కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి మిట్టపల్లూరులోని బోరుబావి నుంచి మిట్ట పల్లూరు, మిట్టపల్లూరు అది ఆంధ్రవాడ, పాతపల్లూరు గ్రామానికి తాగునీటి సౌకర్యాన్ని అందిస్తున్నారు. అయితే 15 రోజుల ముందు పాత బోరుబావి మోటారు పంప్‌ను తీసేసి శ్మశానంలో ఉన్న బోరు బావికి మోటార్ పంపును బిగించి సప్లై చేయాలని మున్సిపల్ అధికారులు సిద్ధం చేస్తున్న సందర్భంలో శ్మశానం బోరుబావి నీళ్లు వద్దంటూ పాత బోరుబావి నీళ్లను సప్లై చేయాలని మిట్టపల్లూరు గ్రామ పెద్దలు బలరాం రెడ్డి, ఆర్ముగం రెడ్డి గ్రామస్తులతో కలిసి కమిషనర్‌కి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు షణ్ముగ రెడ్డి, బొబ్బిలిరెడ్డి, మణిరెడ్డి, గోవిందస్వామి రెడ్డి, సుబ్రమణ్యరెడ్డి, నటేష్ రెడ్డి, నరసింహులు, కార్తీ, కాంతమ్మ మురుగమ్మ, రుక్మిణి, కస్తూరి, చిట్టెమ్మ, విజయ, అంకాళేశ్వరి, దేశమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లోనూ రక్తదానం మిన్న

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని యూనియన్ బ్యాంక్ మేనేజర్ కళ్యాణ్ పేర్కొన్నారు. బుధవారం రాష్ట్రీయ సేవా సమితి వ్యవస్థాపకులు గుత్తా మునిరత్నం ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక రాస్ కార్యాలయంలో మహిళా పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సౌజన్యంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పొదుపు సంఘం సభ్యులు, సిద్ధార్థ కాలేజ్ విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో కె రవి, సిబ్బంది ముని తేజ, బాబు నాయుడు, సిద్ధార్థ కాలేజ్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రసాద్, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

బాలకృష్ణ అభిమాన సంఘ ప్రెసిడెంట్ మృతి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: స్థానిక పట్టణానికి చెందిన బాలకష్ణ అభిమాని సంఘ ప్రెసిడెంట్ గిరి గుండెపోటుతో శనివారం మతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న నగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గాలి భాను ప్రకాష్ పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. పుత్తూరు పట్టణ అధ్యక్షుడు గాలి జీవరత్నం నాయుడు, రవి నాయుడు, సురేష్ నాయుడులు నివాళు లర్పించారు.

బోరు మోటార్ ఏర్పాటు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రూరల్ మండలం రామకష్ణాపురం పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీ పిల్లారి పట్టు వద్ద నిర్మిస్తున్న కాలనీకి కొత్త బోరు స్టాటరు, పైప్ లైన్ సర్పంచి వినిత దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచి వినిత దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కొంతమందికి సదాశివ ఎస్టి కాలనీ వద్ద జగనన్న కాలనీ 90 శాతం పూర్తి చేశామని, మిగిలిన కొంతమందికి పిల్లారి పట్టు వద్ద స్థలం కేటాయించి పనులను ప్రారంభిస్తున్నామని, వాటిని కూడా త్వరలో పూర్తి చేసి లబ్ధిదారులకు ఇచ్చేందుకు కషి చేస్తున్నామని అన్నారు. ఇదంతా మంత్రి ఆర్కే రోజా కషితో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్, వివిధ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

ధరలు తగ్గాలంటే తెలుగుదేశం రావాలి

గాలి భాను ప్రకాష్

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పంచాయతీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడానికి వైసీపీ పాలనలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి-మీ కోసం మీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా 75వ రోజు పుత్తూరు రూరల్ మండలం పరమేశ్వరమంగళం పంచాయతీ కైలాసపురం గ్రామం, కైలాసపురం దళితవాడలో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జ్ గాలి భాను ప్రకాష్ గారు పర్యటించారు. నాయకులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ వైఫల్యాలు తెలిపే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ పెన్షన్లు తీసేయడం, నిత్యావసర ధరలు పప్పు, ఉప్పు, సరుకులు ఆకాశాన్ని అంటుతున్నాయని, తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.500 వచ్చే కరెంటు ఛార్జీలు ఈరోజు రూ.1500 వరకు వస్తుందని కూలి పనులు చేసుకునే వారు ఎలా కడతారని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ రవి కుమార్, మోహన్ రాజు, చిత్తూరు జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, ప్రధాన కార్యదర్శి బాలాజీ, గజపతి సుధాకర్, సోమశేఖర్, రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యవేడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోకి బిఎన్ కండ్రిగ

ప్రజాశక్తి -సత్యవేడు: స్త్రీ శిశుసంక్షేమశాఖను ప్రభుత్వం పునర్ వ్యవస్థీకరించింది. ఇందులో భాగంగా సత్యవేడు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోకి బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను తీసుకొస్తూ, నాగలాపురం మండలంలోని అంగన్వాడీ కేంద్రాలను సత్యవేడు ప్రాజెక్టు పరిధి నుంచి తొలగించి పిచ్చాటూరు ప్రాజెక్టు పరిధిలోకి కలిపేశారు. ఈ మేరకు ప్రభుత్వం మే 1వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో జిల్లా ఐసిడిఎస్ ఉన్నతాధికారి ఆదేశాల మేరకు స్థానిక ఐసిడిఎస్ అధికారులు కార్యాచరణలోకి దిగారు. ఈ క్రమంలో శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ అధికారిని దేవకుమారి బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సంధ్య, శ్రీదేవి, జ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-రేణిగుంట: రాష్ట్రీయ సేవా సమితి వ్యవస్థాపక కార్యదర్శి, పద్మశ్రీ డాక్టర్ గుత్త మునిరత్నం రెండవ వర్ధంతి సందర్భంగా, కరకంబాడి హైస్కూల్ ఆవరణలో రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్త దాన శిబిరాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేసవిలో తిరుపతి పట్టణంలో రక్త కొరత నుంచి కొన్ని ప్రాణాలను కాపాడటానికి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రుయా హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, ట్రస్టీలు, రాస్ బాలాజీ, బాల వికాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జయచంద్ర నాయుడు, క్లస్టర్ లీడర్లు, రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాట్యం, సంగీతం

ప్రాచీన సంప్రదాయాలకు ప్రతిరూపాలు

ప్రజాశక్తి - క్యాంపస్: నాట్యం, సంగీతం ప్రాచీన సంప్రదాయాలకు ప్రతిరూపాలు అని భరతనాట్య విభాగాధిపతి డాక్టర్ హిమబిందు పేర్కొన్నారు. శ్రీ సాయి నటరాజ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో శిల్పారామం వేదికగా నిర్వహించినటువంటి భారతీయ సంగీతం నత్యోత్సవాలు సాయంత్రం అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. హైదరాబాద్ , కేరళ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన అనేక బందాలు చేసిన భరతనాట్యం ,మోహిని అద్దం కూచిపూడి, జానపద నత్యం లతో ఆద్యాంతం ప్రేక్షకులను విశేషంగా అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ భరతనాట్య విభాగాధిపతి డా.హిమబిందు, శిల్పారామం ఏ. ఓ ఖాదరవలి, విశ్వం స్కూల్స్ అధినేత విశ్వనాథ రెడ్డి, శ్రీ సాయి నటరాజ అకాడమీ డైరెక్టర్ శరత్ చంద్ర 80 మంది నాట్య కళాకారులకు నాట్య ప్రభ అవార్డుతో, గురులకు గురు శ్రేష్ట అవార్డుతో సత్కరించారు.